పత్రికాప్రకటన కాకినాడ, 21.2.2019

ఓటరు జాబితాల ప్రచురణ అనంతరం అందిన క్లెయిములు, అభ్యంతరాలు పరిశీలన, జాబితాల్లో సిమిలార్ ఎంట్రీలు, లాజికల్ లోపాలు సవరణ ప్రక్రియలను పెండింగ్ లేకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆర్ఓలు, ఏఆర్ఓలను ఆదేశించారు.

గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆర్ఓలు, ఏఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితాల క్లెయిమ్‌లు అభ్యంతరాలకు సంబందించి అందిన ఫారమ్-6,7,8,8ఏ ధరఖాస్తులపై  బిఎల్ఓలతో క్షుణ్ణంగా ఫిజికల్ వెరిఫికేషన్ నిర్వహించాలని, ఇందుకు బిఎల్ఓలకు తగు అవగాహన కల్పించాలని ఆదేశించారు.  ప్రతి బిఎల్ఓ వెరిఫికేషన్ పై క్షేత్ర స్థాయిలో తప్పని సరిగా తిరగాలని, బిఎల్ఓలు ఈ విధులను నిర్లక్ష్యం చేసినా, పరిశీలించకుండానే నివేదికలు సమర్పించినా సస్పెండ్ చేయాలని ఆదేశించారు.  ఎఈఆర్ఓలు, స్టేషన్ హౌస్ అధికారులుసమన్వయంతో వల్నరబులిటీ పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈఆర్ఓ నెట్‌లో క్రొత్తగా సూచించిన 24వేల డిఎస్ఈ ఓటర్ల పై ఈ నెల 22, 25 నుండి 28 తేదీలలో క్షేత్ర స్థాయిలో పరిశీలన ముమ్మరంగా నిర్వహించాలని, అన్ని ఎంట్రీలపై క్షేత్ర పరిశీలన జరిపినట్లుగా ఆర్ఓలు ధృవీకరించి, తొలగించాల్సిన ఎంట్రీలపై ప్రతిపాదనలు సమర్పించాలన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్ఓ గోవిందరాజులు, ఆర్ఓలు, ఏఈఆర్ఓలు పాల్గొన్నారు.

(సమాచార శాఖచే జారీ)